

సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఏప్రియల్ నెలలో జాతీయ స్థాయిలో 25 అత్యుత్తమ విద్యుత్ కేంద్రాల జాబితాలో 98.57 శాతం పి.ఎల్.ఎఫ్.తో 7వ స్థానంలో నిలిచింది.

# సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

# సింగరేణి సమాచార ప్రభ

మే - 2021



సింగరేణి కార్మికులకు కోవిడ్ వ్యాక్సినేషన్ ముమ్మరంగా కొనసాగుతోంది. ఇప్పటికే దాదాపు 33 వేల మందికి వ్యాక్సినేషన్ పూర్తయింది.

## కరోనా నివారణ చర్యలపై మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, కోల్‌బెల్ట్ ఏరియా ప్రజాప్రతినిధుల హర్షం







కరోనా నుంచి సింగరేణి ఉద్యోగులను రక్షించేందుకు యాజమాన్యం తీసుకుంటున్న చర్యలను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీ అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ప్రశంసించారు. మే 16న రామకృష్ణాపూర్ ప్రాంతీయ ఆసుపత్రిని చెన్నూర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ బాల్క సుమన్, బెల్లంపల్లి ఎమ్మెల్యే శ్రీ దుర్గం చిన్నయ్య, మంచిర్యాల కలెక్టర్ శ్రీ భారతి హోళికెరి, డైరెక్టర్ (ఫైనాన్స్, పి&పి, పా) శ్రీ ఎన్.బలరామ్ తో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. ఆసుపత్రిలో కోవిడ్ బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు సి&ఎం.డి శ్రీ ఎన్.శ్రీధర్ తీసుకుంటున్న చర్యలు బాగున్నాయన్నారు. కార్యక్రమంలో మంచిర్యాల ఎమ్మెల్యే శ్రీ నడిపెల్లి దివాకర్ రావు, శ్రీరాంపూర్ జి.ఎం. శ్రీ ఎం.సురేష్, మందమర్రి జీఎం శ్రీ చింతల శ్రీనివాస్, బెల్లంపల్లి ఇన్‌ఛార్జి జీఎం శ్రీ బళ్లారి శ్రీనివాస్, జడ్పీ చైర్‌పర్సన్ శ్రీమతి నల్లాల భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాగా మే 17న ఆర్.జి.-1 ఏరియాలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిని రామగుండం శాసనసభ్యులు శ్రీ కోరుకంటి చందర్, మేయర్ శ్రీ బంగి అనిల్ కుమార్, జి.ఎం. శ్రీ కె.నారాయణ తో కలిసి సందర్శించి, కోవిడ్ బాధితులకు అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. మే 29వ తేదీన కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన ఆసుపత్రిని స్థానిక శాసనసభ్యులు శ్రీ వనమా వెంకటేశ్వరరావు సందర్శించి, సింగరేణి యాజమాన్యం ప్రత్యేకంగా 4 చోట్ల ఆక్సిజన్ ప్లాంటులను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ (ఫైనాన్స్, పి & పి, పా) శ్రీ ఎన్.బలరాం, జి.ఎం. లు శ్రీ నాగభూషణ్ రెడ్డి, శ్రీ దేవికుమార్, శ్రీ రమేష్‌రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీమంథా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రూ॥3.5 కోట్లతో 5 ఆక్సిజన్ ప్లాంట్లు, రూ॥3.15 కోట్లతో వెంటిలేటర్లు, అత్యవసర వైద్య పరికరాల కొనుగోలు : సిఅండ్ఎం.డి.



సింగరేణి ఆసుపత్రులలో కోవిడ్ చికిత్స పొందుతున్న బాధితులకు ఆక్సిజన్ కొరత రాకుండా చూసేందుకు కంపెనీలోని 5 ఆసుపత్రులలో ఆక్సిజన్ ప్లాంట్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటుకు వెంటనే సంస్థ సి & ఎం.డి ఎండి శ్రీ ఎన్.శ్రీధర్ నిధులు మంజూరు చేశారు. సింగరేణి ప్రధాన ఆసుపత్రి, రామగుండం, భూపాలపల్లి, రామకృష్ణపూర్, బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రులలో 3.5 కోట్ల రూపాయలతో 5 ప్రాణవాయువు ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆసుపత్రులకు అవసరమైన వెంటిలేటర్లు, ఇతర అత్యవసర సేవల వైద్య పరికరాలను కొనుగోలుకు రూ3.15 కోట్లు మంజూరు చేశారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఆక్సిజన్ ప్లాంట్లు జూన్ చివరినాటికి అందుబాటులోకి రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. సింగరేణి కార్మికులను ఫ్రంట్ లైన్ వారియర్స్ గా గుర్తించి అందరికీ వ్యాక్సినేషన్ చేయించనున్నట్లు వెల్లడించారు.

## కార్మికులందరికీ ముమ్మరంగా వ్యాక్సిన్



కోవిడ్ నియంత్రణ చర్యల్లో భాగంగా సింగరేణీయులందరికీ వ్యాక్సినేషన్ ముమ్మరంగా సాగుతోంది. ఆర్.జి-1 ఏరియాలో వ్యాక్సినేషన్‌ను డైరెక్టర్ (ఓ.పి.) శ్రీ ఎస్.చంద్రశేఖర్ పరిశీలించారు. ప్రతీ ఒక్కరు విధిగా వ్యాక్సిన్ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

డైరెక్టర్(పా, ఫైనాన్స్, పిపి) శ్రీ ఎన్.బలరాం మే 16వ తేదీ ఉదయం 1 గంటలకు గోదావరిఖనిలోని ఆర్‌జీ1 ఏరియా ఆసుపత్రిని ఏరియా జీఎం శ్రీ కె. నారాయణతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కోవిడ్ వార్డుల్లో చికిత్స పొందుతున్న వారిని కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే కోలుకుంటారని, అధైర్యపడొద్దని భరోసా నింపారు. డైరెక్టర్ (పా) కన్వీనర్‌గా ఏర్పడిన కోవిడ్ టాస్క్ ఫోర్సు కమిటీ మే 18వ తేదీన కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన ఆసుపత్రిని సందర్శించింది.



## భూపాలపల్లిలో 10 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ప్రారంభం



సౌర విద్యుత్ ఉత్పత్తిలో సింగరేణి మరో మైలురాయిని అధిగమించింది. భూపాలపల్లిలో సింగరేణి నిర్మించిన 10 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ను మే 31వ తేదీన డైరెక్టర్ (ఫైనాన్స్, పి&పి, పా) శ్రీ ఎన్.బలరామ్, డైరెక్టర్ (ఇ&ఎం) శ్రీ డి.సత్యనారాయణ రావు ప్రారంభించారు. 300 మెగావాట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తి లక్ష్యంలో భాగంగా భూపాలపల్లిలో 10 మెగావాట్ల ప్రారంభించినట్లు డైరెక్టర్ ఇ&ఎం శ్రీ డి.సత్యనారాయణ రావు తెలిపారు. మూడవ దశలో 81 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను ఈ ఏడాది అక్టోబర్ నాటికి పూర్తి చేసి సౌరవిద్యుత్ నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమిస్తామన్నారు.



కార్యక్రమంలో భూపాలపల్లి జి.ఎం. శ్రీ సి.హెచ్.నిరీక్షణ్ రాజు, జి.ఎం. (ఓ.ఎస్.డి.) శ్రీ టి.శ్రీనివాసరావు, జి.ఎం. (సోలార్) శ్రీ బి.వి. సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఆసుపత్రికి రూ॥5 లక్షల సి.ఎస్.ఆర్. నిధులు



కరోనా బాధితుల కోసం సింగరేణి యాజమాన్యం సామాజిక బాధ్యతగా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ సిలెండర్ల రీఫిల్లింగ్ కోసం 5 లక్షల రూపాయల చెక్కును అందజేసింది. సత్తుపల్లి ఎం.ఎల్.ఎ. శ్రీ సండ్ర వెంకటవీరయ్య, ఖమ్మం కలెక్టర్ శ్రీ ఆర్.వి.కర్ణన్ అభ్యర్థన మేరకు సింగరేణి సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు డైరెక్టర్ (పా, ఫైనాన్స్, పి&పి) శ్రీ ఎన్.బలరామ్ ఈ చెక్కును మే 27వ తేదీన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యురాలు శ్రీమతి వసుమతి దేవికి అందజేశారు.

## రూ॥40 లక్షలతో కార్మికులకు మాస్కులు, శానిటైజర్లు



సింగరేణిలో కరోనా నివారణ చర్యల్లో భాగంగా సంస్థ సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు 40 లక్షల రూపాయల వ్యయంతో 2 లక్షల మాస్కులు, 40 వేల హ్యాండ్ శానిటైజర్లను కొనుగోలు చేసినట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) శ్రీ జె.ఆల్విన్, జనరల్ మేనేజర్ (కో–ఆర్డినేషన్, మార్కెటింగ్) శ్రీ కె.సూర్యనారాయణ తెలిపారు. మే 24వ తేదీన సింగరేణిభవన్‌లోని ఉద్యోగులకు, అవుట్‌సోర్సు కార్మికులకు మాస్కులను, శానిటైజర్లను పంపిణీ చేశారు.